# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 185 పేజీలు - 8 గురువారం 29 మే 2025


## మళ్లీ కరోనా కలకలం..

### - చండీగఢ్‌లో వైరస్‌తో ఒకరు మృతి..!

**తొలి అక్షరం/చండీగఢ్:** కరోనా మహమ్మారి మళ్లీ కలకలం సృష్టిస్తున్నది. గత కొద్ది నెలలుగా స్తబ్దుగా ఉన్న వైరస్ మళ్లీ రూపం మార్చుకొని విరుచుకుపడుతున్నది. గత కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో కేసులు నమోదయ్యాయి. తాజాగా చండీగఢ్‌లో కరోనా వైరస్‌తో ఓ వ్యక్తి మృతి చెందాడు. చండీగఢ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలోని సెక్టార్-32లో బుధవారం 40 సంవత్సరాల వ్యక్తి కొవిడ్ బారినపడి చనిపోయాడని ఓ అధికారి తెలిపారు. జీఎంసీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ జీపీ థామి ధ్రువీకరించారు. రోగిని లూథియానా నుంచి రిఫర్ చేశారని.. రెండురోజుల కిందట శ్వాసకోశ సమస్యలతో ఆసుపత్రిలో చేరాడని.. మంగళవారం పరీక్షలు చేయగా కొవిడ్ పాజిటివ్‌గా తేలిందన్నారు. బుధవారం సదరు వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ నుంచి ప్రేరణ పొందా : మోడీ నివాళి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 28:** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు.. దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. సినిమాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటున్నారని చెప్పారు. సమాజ సేవ, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేస్తోందని వివరించారు.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం
- కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే28:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు.

వివరాలు 2లో

## జూన్ 2న రాజీవ్ యువ వికాస కార్యక్రమం

- లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందించాలి
- జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సిఎం భట్టి ఆదేశం



**తొలిఅక్షరం/హైదరాబాద్,మే28:** రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని

వివరాలు 2లో



## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

### - సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే28:** తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965,

వివరాలు 2లో

## ముప్పై ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

- పద్మశ్రీ ఉద్యమకారులకు దక్కిన గౌరవం
- మందకృష్ణ మాదిగా వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,మే28:** వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులం దరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు. 1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింద న్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కా రాల రెండో విడత ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా మందకృష్ణ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు.

వివరాలు 2లో



## పంట నష్టపోయిన రైతులకు ఊరట

### - పరిహారాన్ని ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే28:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆసరాగా నిలిచింది. రైతులకు ఊరట నిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పంట నష్ట పరిహారం నిధులను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల వడగంట్ల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల్లోని 5,528 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనా నివేదిక ప్రచారం ప్రభుత్వం రూ. 51.52 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మే నెలకు పంట నష్టపరిహారం నిధులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు.

## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కెటిఆర్

- అది ఎన్‌డిఎ నివేదిక అంటూ విమర్శలు
- కెసిఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఆరోపణలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే28:** మేడిగడ్డ బ్యారేజీ పై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శిం చారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోప ణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోష మన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడి గడ్డ బ్యారేజీపై ఎన్డీఎఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నిం చడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు

వివరాలు 2లో



## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

- మహానాడులో ఏకగ్రీవంగా ఎన్నిక
- ఇప్పటికే 30 ఏళ్లుగా అదే పదవిలో చంద్రబాబు
- మరో రెండేళ్ల పాటు ఆయనే అధ్యక్షుడు

**తొలి అక్షరం/కడప,మే28:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నారా చంద్రబాబు నాయుడు మరో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఇప్పటికే ఆయన ఆ పదవిలో 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. 1995 లో తొలిసారి పార్టీ పగ్గాలు చేపట్టిన ఆయన అప్పటి నుంచి కొనసాగుతునే ఉన్నారు. టీడీపీ అధ్యక్ష ఎన్నిక ప్రతి రెండేళ్లకొకసారి జరుగుతుంది.

వివరాలు 2లో

## వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

### - బిజెపి నేతలకు కిషన్ రెడ్డి క్లాస్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే28:** తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు- ప్రెస్ మీట్లు- పెట్టి

వివరాలు 2లో

## 12 లక్షలు లంచం డిమాండ్

### - ఆర్ఐ కృష్ణను అరెస్ట్ చేసిన ఎసిబి

**తొలి అక్షరం/రంగారెడ్డి,మే 28:** లంచం తీసుకుంటున్న అధికారులు ఎంత మందిని అరెస్ట్ చేసినా.. అవినీతి చేసే వాళ్లలో మాత్రం ఏమాత్రం మార్పు రావడం లేదు. చిన్న పని పెద్ద పని అనే తేడా లేకుండా లంచం డిమాండ్ చేసే అధికారులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. తాజాగా అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో లంచగొండి అధికారి చిక్కాడు. పట్టాదార్ పాస్ పుస్తకంలో 7 గుంటల స్థలం నమోదుకు లంచం డిమాండ్ చేసిన ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణని అధికారులు అరెస్ట్ చేశారు. రూ.12లక్షలు ఇస్తే భూమిని పాస్‌బుక్‌లో నమోదు చేస్తానని బాధితుడిని కృష్ణ బెదిరించాడు. ఆర్ఐతో మాట్లాడిన కాల్ రికార్డులను బాధితులు ఎసిబి అధికారులకు ఇచ్చారు. దీంతో ఆర్ఐ కృష్ణను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు.

## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

(మొదటి పేజీ తరువాయి)

జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

## ముప్పై ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారుల ందరికి దక్కిన గౌరవం. సమాజంలో అన్ని వర్గాల అండదం డలతోనే ఉద్యమం సాధ్యమయింది. 1994లో ఉద్యమం మొదలైంది, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యమ లక్ష్యం నెరవేరింది, కేంద్రం గుర్తింపు కూడా ఇచ్చింది. పద్మశ్రీ అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. ఇంకా పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటుంది. చట్టసభల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయి. రాజకీయాల్లోకి వచ్చినా కండువా మారదు. రాజకీయ చైతన్యం కోసం కూడా సిద్ధం అవుతాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు అన్యాయం జరిగింది. ఏపీలో చంద్రబాబు నాయుడు మాదిగలకు ప్రాతినిధ్యం పెంచారు' అని మందకృష్ణ మాదిగ అన్నారు.


## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

2014 రాష్ట్ర విభజన వరకు పార్టీ అధ్యక్షునిగా ఆయన ఉన్నారు. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.కాగా నేడు మహానాడులో పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకొనేందుకు నోటిఫికేషన్ విడుదల అయింది. మొదట అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగిన తర్వాత మిగిలిన కార్యవర్గం ఏర్పాటు అవుతుంది. అయితే టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అధ్యక్షపదవి ఏకగ్రీవం అవుతూనే ఉంది.ఇక పార్టీ అధ్యక్షపదవికి చంద్రబాబు ఒక్కరే నామినేషన్ వేశారు.. దీంతో ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు..

## 4కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం,మే28:** తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా.. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉంది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. వీటి రవాణా మాత్రం ఆగడంలేదు. ఈజీ మనీకి అలవాటు పడ్డ వారు గంజాయిని రవాణా చేస్తున్నారు. తాభాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. పక్కా సమాచారంతో బుధవారం జూలూరుపాడు మండలంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి 8.30 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. అనంతరం తొమ్మిది మంది సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన గంజాయి ధర మార్కెట్ లో రూ.4 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి ముఠాపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

## జూన్ 2న రాజీవ్ యువ వికాస కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్థికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తోడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి తో పాటు- రాష్ట్ర జి.డి.పి. లో వారిని భాగస్వామ్యం చేసే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలని సి.ఎస్ సూచించారు. అదేవిధంగా వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత జిల్లాలలో కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తలపై దృష్టి సారించాలని సి.ఎస్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ ఇ.శ్రీధర్, బీసీ సంక్షేమ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ-వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగ డుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలు ఒడటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరా ని రిపోర్టును పట్టు-కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలా కోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ- అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు- కాంగ్రెస్-బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

## కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

### ● కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు



**తొలి అక్షరం/గజ్వేల్,మే28:** కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం.విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు-, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు-, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

## వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు- పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు- అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హూందాగా ప్రవర్తించాలని సూచించారు.బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు- ప్రెస్‌మీట్‌లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ

### ● దండుగులను అరెస్ట్ చేసిన పోలీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే28:** మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటు-ంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు. రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. ఈ క్రమంలో జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు- రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు- గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

## బాసర ఆర్జీయూకెటిలో నోటిఫికేషన్ విడుదల

**తొలి అక్షరం/బాసర,మే 28:** ఆర్జీయూకేటీ- బాసర, మహబూబ్ నగర్ సెంటర్ లలో ఆరు సంవత్సరాల సమీకృత విద్యా విధానంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించుటకు అడ్మిషన్ నోటిఫికేషన్ ను వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విడుదల చేశారు. గ్రామీణ పేద విద్యార్థులకు 2008వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ విశ్వవిద్యాలయం సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పాటయిందని, తదనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నామని తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేద విద్యార్థులు పొందుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. నోటిఫికేషన్ వివరాలు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ. ఆర్ జి యు కే టి. ఏసి. ఇన్ వెబ్ సైట్ ను సందర్శించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓయస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, కో కన్వీనర్ డాక్టర్ దేవరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ విటల్, మంతపురి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరికుంట్ల గ్రామంలో రైతుల ధర్నా

- తడిసిన ధాన్యంతో రోడ్డుపై ధర్నా చేస్తున్న రైతులు
- తడసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**తొలి అక్షరం/దంతాలపల్లి,మే 28 :** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం, కుమ్మరికుంట్ల గ్రామంలో బుధవారం దంతాలపల్లి – సూర్యాపేట మెయిన్ రోడ్డు పై రైతులు ధాన్యం బస్తాలతో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 55 రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకు వచ్చామని, కొనుగోలు కేంద్ర నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లనే ధాన్యం తడిసిందని నిర్వాహకులు తమ ఇష్టానుసారం వ్యవహరించడం వల్ల మా ధాన్యం తడిసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ,తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారని,తక్షణమే స్పందించి సంబంధిత అధికారులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం జరుగుతుందని ఇప్పటికైన రైతులకు న్యాయం చేయాలని ధర్నా చేయడంతో బారీగా వాహనాలు నిలిచి ట్రాఫిక్ జామ్ అయ్యింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పోలీసులు తహసిల్దారుతో చరవాణిలో మాట్లాడి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అడగడంతో దానికి తహసిల్దారు స్పందిస్తూ కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.ఆరుకాలం కష్టపడి ధాన్యాన్ని పండిస్తే కొనుగోలు చేసే నాధుడే లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇంకా ఎన్నిరోజులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాయాలని రైతులు పోలీసుల, అధికారుల కాళ్ళు మొక్కడం కలచివేసింది.దర్నాలో చల్ల గోవిందు, కోడి వెంకన్న, జటంగి రామచంద్రు, మంగి రామ్మూర్తి, ఏరుకొండ ప్రశాంత్ ఉప్పలయ్య,గంధసిరి లక్ష్మణ్ పిచ్చయ్య,కారుపోతుల మీసాల సోమయ్య,దుండి శీను,తండా రామస్వామి,పాలకుర్తి బాబు,వెంకన్న, సోమలింగం బిక్షం,లక్ష్మయ్య,సోమయ్య,వెంకన్న,రాములు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో విత్తనాలు ఎరువులు అందించాలి

- రైతాంగ సమస్యలను పరిష్కరించాలి..
- ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఉడ్గుల లింగన్న




**తొలి అక్షరం/దంతాలపల్లి మే 28 :**అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రంను స్థానిక తహసీల్దార్ కు అందజేసారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడుగుల లింగన్న,తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఇరుగు నాగన్నలు, మాట్లాడుతూ సకాలంలో విత్తనాలు ఎరువులు అందించాలని, 2025 ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున బహిరంగ మార్కెట్లలోకి నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు ,నకిలీ పురుగుమందులు విక్రయించిన వారి మీద పిడి యాక్ట్ కేసులు పెట్టి వాళ్ళ లైసెన్సులు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్,ఎఓ,ఎఈఓ లు నిత్యం చెక్కింగ్ చేయాలని నకిలీ విత్తనాలు ఎరువులు అరికట్టాలని నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు బహిరంగ మార్కెట్లలో రైతులకు సరిపడ అందుబాటులో ఉంచాలని, ఎస్సీ ,ఎస్టీ రైతులకు విత్తనాలను ఉచితంగా అందజేయాలని మిగతా రైతులకు 50 శాతం సబ్సిడీ ద్వారా అందజేయాలని బ్లాక్ మార్కెట్లను నివారించాలని రైతాంగానికి ఉండబడిన రుణాలు బ్యాంకులలో అప్పులన్నింటిని ఒకేదఫాలో రుణమాఫీ చేయాలని కొత్త రుణాలను సకాలంలో బ్యాంకులవారు ఎలాంటి షరతులు పెట్టకుండా కొత్త రుణాలను ఇవ్వాలని వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులు గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి పంట మార్పిడి గురించి వాతావరణ మార్పుల గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని తమరి ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో లాక మల్లయ్య,వర్రే యాకయ్య, కొండ యాకయ్య, బండి ఐలయ్య,రవి, కందుల కొమరయ్య,సుధాకర్, రాజయ్య, రమేష్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ స్థానిక ఎన్నికలపై లేదా..?
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**తొలి అక్షరం/రామన్నపేట మే 28:** రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న ధ్యాస స్థానిక ఎన్నికలపై సంస్థల ఎందుకు లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరం నర గడుస్తున్నా ఇప్పటికి ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు.నిధులు రాక అభివృద్ధి లేక పాలన కుంటుపడిందన్నారు. గ్రామాల్లో మౌలిక సమస్యలు పేరుకుపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా పాలన అని ప్రచారానికే ప్రభుత్వం పరిమితమయ్యిందని హెద్దేవా చేశారు. ఆడంబరంగా అందాల పోటీలు నడుపుతున్న రేవంత్ ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహిచే సోయి లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్,గొరిగే సోములు,నాగటి ఉపేందర్, ఎండీ రషీద్, అవనగంటి నగేష్, మేడి గణేష్, బోడిగే రజిత తదితరులు పాల్గొన్నారు.




# అమాయక ప్రజలను నమ్మించి పది లక్షలతో హుడాయించిన ఘరానా కేటుగాడు

- ఆచూకీ చెప్పిన వారికి రూ. 20,000 నజరానా



**తొలి అక్షరం/మరిపెడ మే 28:** పేద, అమాయక ప్రజలను మోసం చేయడమే ఇతని టార్గెట్ తన మాయ మాటలతో ఎంతటి వారినైనా సరే ఇట్టే బుట్టలో వేసుకొని అప్పు పుట్టించుకో గల సామర్థ్యం ఉన్నవాడు గతంలోనూ ఇలా కొన్ని కొన్ని ఏరియాలలో అప్పులు చేసి వారికి తెలియకుండా మఖం మారుస్తున్న కేటుగాడు వైజాగ్ లో ఇలానే చేశాడు తర్వాత రాజమండ్రి లోను ఇలాగే చేశాడు. వీడి వలలో ఇప్పుడు మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామానికి చెందిన కొంతమంది పేద అమాయక ప్రజలు బలవుతున్నారు వీడి మోసపూరిత మాయమాటలు నమ్మి అప్పులు ఇచ్చారు అతడు అతడు మాట్లాడే విధానం చూసి నిజంగానే ఎంత ఆపద ఉందో అని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి అసలే జాలిగుణం ఎక్కువ కాబట్టి అతనికి డబ్బులు అందించి సహాయం చేశారు కానీ వాడు ప్రతిక్షణం మాయమాటలు చెబుతూ నా భార్యకు బాగోలేదు నా పిల్లలకు బాగోలేదు హాస్పిటల్ లో ఉన్నారు నాకు అక్కడ ప్లాట్ ఉంది ఇక్కడ ప్లాట్ ఉంది అంటూ హితవ్ పలికి ప్రజలను నమ్మించి మాయ చేసి తన మాయమాటలతో వంచించి చివరికి తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటూ దాదాపుగా ఒక 10 లక్షల రూపాయల వరకు అప్పుగా తీసుకొని కొంతకాలం గ్రామంలోనే వ్యవసాయం చేస్తున్నట్టు నటించి చెప్పా పెట్టకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని ఎక్కడికో పారిపోయాడు కొంతమంది దగ్గర అతడి ఆధార్ కార్డు ఉండడంతో దానిమీద ఉన్న అడ్రస్‌కు కూడా వెళ్లి చూశారు అయినా కూడా తిరిగి తిరిగి ఇంకా ఖర్చు పెరిగిందే తప్ప ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది అంటూ బాధితులు వాపోతున్నారు అతని భార్య కొడుకు ఉన్నారు కానీ వారి ఇంటికి వెళ్లి ఈ విషయం చెబితే నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నారు అతను ఎక్కడ పోయినా మాకు సంబంధం లేదు ఎప్పుడో వదిలేసాను అంటూ తన భార్య చెప్తుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అయితే ఇదంతా చూస్తే తన కుటుంబంతో కలిసి అతనే ఒక పెద్ద హైడ్రామా చేస్తున్నాడా అనే సందేహం కూడా వారిలో కలుగుతుంది ఇలాంటి వారిని వదిలిపెడితే ఇంకా చాలామంది పేద ప్రజలను మోసం చేసే అవకాశం ఉంది ఎట్టి పరిస్థితుల్లోనూ అతడిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు ఎక్కడ ఉన్న వెతికి మరి అతని పట్టుకొని తగిన శాస్త్రి చేసి పోలీస్ స్టేషన్లో అప్పగిస్తాం అంటూ బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎవరైనా సరే ఇతను ఎక్కడైనా కనిపిస్తే దయచేసి పట్టించండి ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేయండి 919666096361 పట్టించిన వారికి 20 వేల రూపాయల నగదు బహుమానం కూడా లభిస్తుంది మీము మోసపోయినట్టే మరి ఎవరు మోసపోకుండా ఇలాంటి సైబర్ నేరగాళ్ల పట్ల మిగతా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండండి అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు


# కేశవరావ్ నువ్వు అమరుడవు..




**తొలి అక్షరం/రామన్నపేట మే 28:** దశాబ్దాల అజ్ఞాతపు చిరునామా నువ్వు..గొంతు లేనోళ్ళ మీదబలం లేనోళ్ళ మీద అంతులేని ప్రేమతోపేరు మార్చుకొనిఅడ్రస్ మార్చుకొని ఆయుధం పట్టిఅంతిమ శ్వాస దాకమడమ తిప్పనినీ పోరాట పంధానీ త్యాగంమాటలకందనిది..మరవడం సాధ్యం కానిది.. జోహార్ కేశవరావ్....కేశవరావ్ నువ్వు అమరుడవు..ఆర్ఇసి నుండి అబూజ్మడ్ దాకగంగన్నగా బసవరాజుగా బీఆర్ దాదాగా సాగిన నీ పయనంచరిత్ర లిఖించింది..నీ అమరత్వాన్నినీ ఆశయాన్ని మోసుకెళ్ళే మరో తరం ఉదయించడం మొదలయ్యి ఒది.. పారిన నీ రక్తం లక్షల మెదళ్ళకు ఇంధనమైనీ ఆశయాన్ని మోసుకెళ్ళినవ సమాజపు సమ సమాజపు స్వప్నాన్ని నిజం చేసి నీకు నివాళి అర్పిస్తుంది.. జోహార్ కేశవరావ్.. కేశవరావ్ నువ్వు అమరుడవు.. పేరున్న కాలేజీ ఆర్ ఇ సి లో చదివినవు కదా అందరిలా పెద్ద ఉద్యోగంలో చేరి డబ్బుల కుప్పలు పోగు చేసుకోక ఆయుధం ఎత్తి జీవితమంతా అజ్ఞాత పోరాటం చేసి కోట్ల గుండెల ప్రేమను పోగుచేసుకున్న నువ్వు అమరుడవు.. ఈ భూగోళం ఉన్నంతవరకు నువ్వు బతికే ఉంటావ్.. జోహార్ కేశవరావ్.. కేశవరావ్ నువ్వు అమరుడవు.. నీ ఆనవాళ్ళు కోట్ల మెదళ్ళను ఆలోచింపచేస్తాయని లక్షల హృదయాలను కదిలిస్తాయని వేలల్లో వీరులు ఉద్భవిస్తారని భయమో ఏమో గాని ఎవరి కోసమైతే నీ రక్తం చిందించావో ఆ రక్తబాంధవ్యుల నివాళి నీకు దక్కకుండా అమానవీయంగా విలువలు వదిలేసి ఎవరికి తెలియని జాగలోపెట్రోలుతో కాల్చి శునకానందాన్ని పొందారేమో! పాపం వాళ్లకు తెలియదు కాల్చింది నీ దేహాన్నే కానీ నీ ఆశయాన్ని కాదు.. జోహార్ కేశవరావ్..కేశవరావ్ నువ్వు అమరుడవు..ఎర్ర పూల కారిడారుకువెలుగువు నువ్వుఅడవి బతుకుల్లోధైర్యం నింపినఆయుధం నువ్వునీ జ్ఞాపకం అమరంనీ ఆశయం అమరందేశమంతా ఎర్ర పూల తోటలుపండాలనే నీ కలతీరుతదేమో..మనుష్యులంతా సమానంగా చూడబడే రోజు వస్తుందేమో..నీ త్యాగానికినీ మరణానికిఅర్థం దొరుకుతుందేమో.. జోహార్ కేశవరావ్..

– డాక్టర్ ఫిరోజ్ ఖాన్కాకతీయ యూనివర్సిటీ వరంగల్

# జూన్ 6వ తేదీన ఆలేరు నియోజకవర్గానికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే 28:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో జూన్ 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంబంధించిన స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావుతో సంబంధిత అధికారులతో సభ స్థలంలో హెలి ప్యాడ్, సభ స్థలం, పార్కింగ్, స్థలాలను కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్ట్ 700కోట్లతో, మెడికల్ కాలేజ్ 183కొట్లతో, ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200కోట్లతో , వేద పాఠశాల 23కోట్లతో , కొలనుపాక, కాల్వపల్లి, కాల్వర్టులు 15కోట్లతో, మోటకొండూరు మండల ప్రభుత్వ కార్యాలయలు 10కోట్లతో , గోదాములుకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. జూన్ 6వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,కోమటి వెంకటరెడ్డి , ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ హాజరువుతున్నారని ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి సుమారు 50 వేల మందితో పెద్ద ఎత్తున్న తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో సభ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు.



# చిన్నారులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట మే 28:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన మేకల రాములు కుమారుడు కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వివాహ కానుక అందజేసిన బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే 28:** యాదాద్రి గుండాల మండలం సుద్దాల గ్రామనికి చెందిన యెర్ర విమల విలియమ్ కేరి కూతురు వివాహానికి ు గొల్లన పద్మ కీ"శే" అశోక్ కూతురు వివాహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత వివాహ కానుక అందజేశారు.

# బోస్కో సేవ కేంద్రం నీడ్స్ స్వచ్ఛంద సంస్థ వీలీడ్ సంయుక్తంగా మహిళాభివృద్ధిపైన అవగాహన కార్యక్రమం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో సర్వేపల్లి గ్రామంలో బోస్కో సేవ కేంద్రం వారి సహకారంతో మహిళా జీవనశైలి ఆరోగ్యము మరియు పోషక ఆహారము మహిళాభివృద్ధి మహిళా సంక్షేమం కుటుంబ సంక్షేమంపై నీడ్స్ స్వచ్ఛంద సంస్థ వీలీడ్ సముక్తంగా అవగాహన కార్యక్రమము ఈ కార్యక్రమంలో సర్వేపల్లి గ్రామం మహిళలు ఎస్ హెచ్ జి లీడర్స్ అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెలీడ్ తెలంగాణ కోఆర్డినేటర్ జి మల్లేశ్వరి, నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి,విబికె లావణ్య, కే అందాలు, అంగన్వాడి టీచర్ కే చంద్రకళ, అరుణ, రంగమ్మ, లక్ష్మమ్మ, ఉప్పలమ్మ, మంజుల, ప్రీతి, లావణ్య, లక్ష్మి, శారద, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి కార్యక్రమం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజలకు స్ఫూర్తిదాయకమని పేదల పాలిట పెన్నిధి అని అన్నార్థుల ఆకలి తీర్చిన మహానీయుడని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జ్ వేగు బాల్ నర్సయ్య కొనియాడారు. ఆత్మకూరు(ఎం) మండలం కేంద్రంలో పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బొబ్బల పద్మా రెడ్డి, సామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ హడ్వాక్ కమిటీ సభ్యులు తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహా గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ శాఖ కార్యదర్శి ముకర్ల శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.







## పలు శుభకార్య కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**తొలి అక్షరం/రామన్నపేట మే 28:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన గాదె రాములు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన కూనూరు మహేశ్ కుమార్తె - కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గర్దాసు విక్రమ్






**తొలి అక్షరం/రామన్నపేట మే 28:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన దేశపాక కృష్ణవేణి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం తో ఈరోజు దశదిన కార్యక్రమానికి హాజరై వాళ్లకుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ఇంద్రపాలనగరం యువ నాయకులు గర్దాస్ విక్రమ్

## నందమూరి తారకరామారావు 102వ జయంతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే 28:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని స్వర్గీయ విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 102వ జయంతి మండల కేంద్రంలోని టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు షాదం కృష్ణయ్య, మాజీ మండల శాఖ అధ్యక్షులు బేతాళ బాలనరసింహుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజవర్గ టి టిడిపి ఇన్చార్జ్ రేగు బాల నరసింహ, జిల్లా నాయకులు మచ్చ నరసింహ గౌడ్ హాజరయ్యారు. తెలుగుదేశం జెండాను ఆవిష్కరించి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ వ్యతిరేకంగా నిరసన

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 28:** ఆపరేషన్ కగార్ వ్యతిరేకంగా మహబూబాబాద్ లో అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తెలంగాణ ప్రజా ఫంటు నాయకులు రమాదేవి, సంజీవ, నాగభూషణం అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మెహబూబా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య, మాస్ లైన్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ చిన్న చంద్రన్న వివిధ ప్రజాసంఘాల నాయకులు వట్టం ఉపేందర్,హరినాయక్, బోడ లక్ష్మణ్, గూగులోత్ భీమా నాయక్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ హెచ్ లింగన్న, అశోక్, గీత,గుజ్జు దేవేందర్, సామ పాపయ్య, బట్టు చైతన్య తదితరులు పాల్గొన్నారు..



# మీ కాళ్ళు మొక్కుత.. బాంచన్ మా వడ్లు కొనండి

- మా వడ్లు కొనండి అంటూ తహసిల్దార్ కాళ్ళు మొక్కిన మహిళా రైతులు





**తొలి అక్షరం/నరసింహుల పేట మే 28:** మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలంలో 40 రోజులు గడిచినా ధాన్యం కొనుగోలు చేయలేదని, తమ గోసను పట్టించుకోవాలంటూ తహసీల్దార్ కాళ్ళు మొక్కుతున్న మహిళా రైతులు కొన్ని రోజులైతే మళ్ళీ నారుశ పోయాలని, యాసంగి ధాన్యమే కొనకపోతే వానకాలం సాగు ఎలా చేస్తామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులుఐకెపి సెంటర్లో ప్రైవేటు వ్యక్తి హల్చల్‌పేరుకే సీరియల్ నెంబర్ పైసలిస్తేనే కాంటాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న వైనంపట్టింపు లేని ప్రభుత్వ అధికారులు?నరసింహులపేట ఐకెపి సెంటర్లో సెంటర్ మెయింటెనెన్స్ కు సొసైటీ లో పనిచేసే స్థానిక ప్రభుత్వ సిబ్బంది ఉండగా ప్రైవేట్ వ్యక్తిని నియమించుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతూ కాంటలు పెట్టే సమయంలో సామాన్య రైతులపై జులుం ప్రదర్శిస్తున్నాడు పైకి నామమాత్రంగా లిస్టుల పేరు ఉంటేనే పెడతానని లో లోపల మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ పైసలు ఇస్తేనే పెట్టించిన సందర్భాలు చాలానే ఉన్నాయి . రోజుల తరబడి ఒడ్లు సెంటర్లో ఉంచి వర్షాలు పడుతుంటే మొలకెత్తుతున్న ధాన్యాన్ని చూసి సామాన్య రైతులు కంటనీరు పెట్టుకుంటూ ఇదేమిటనే ప్రశ్నించిన సామాన్య రైతులపై దురుసుగా ప్రవర్తిస్తూ నాకు ఎమ్మెల్యేలు ఎంపీలు చెప్తేనే పెడతలేను మీరు చెప్తే పెడతాన అంటూ సామాన్య రైతులపై చిందులు వేస్తున్నాడు వారం రోజుల కింద కాంటాక్ట్ పెట్టిన వడ్లు లారీకి ఎందుకు వేయలేదని ప్రశ్నించిన రైతులను దృష్టిలో పెట్టుకొని నేటికీ లారీకి వేయని వైనం రైతులపై చిందులు వేస్తూ నిలువున దోపిడీ చేస్తున్నటువంటి ప్రవేటు వ్యక్తిని ఎందుకు నియమించుకున్నారో అని ఐకెపి సెంటర్ నిర్వాహకులపై రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్ వ్యక్తిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు అనంతరం తాసిల్దార్ రమేష్ బాబుమాట్లాడుతూ రెండు రోజులలో కొనుగోలు చేసి విల్లర్లకు పంపుతామని హామీ రైతులకు ఇచ్చారు రైతులు హామీ ఇచ్చారు

# యాదగిరిగుట్ట దేవస్థానం గోదాం నుండి చింతపండు దొంగతనం చేస్తూ పట్టుబడ్డ సురక్ష ఉద్యోగులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే28:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట దేవస్థానం గోదాం నుండి 10 సంచుల చింతపండు సుమారు 350 కిలోల చింతపండు దొంగతనం చేస్తూ పట్టుబడ్డ సురక్ష ఉద్యోగులు. ఈ విషయం మీద దేవస్థానం డిఈఓకి బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ పూర్తి స్థాయి ఈఓ లేకపోవడం వల్ల అధికారులు ఇష్టం వచ్చినట్టు దోపిడీకి తెరతీస్తూన్నారు వీరి వెనక ఉన్నతాధికారుల హస్తం ఉంది. ఎందుకంటే ఆ అర్ధరాత్రి ఆ యొక్క గోదాం, ప్రసాద తయారీ కేంద్రాల తలుపుల తాళాలు ఎలా తీసి ఉన్నాయి. దొంగతనానికి ఉపయోగించినటువంటి కారు ఆ రాత్రి పైకి ఎలా వచ్చింది? ఎవరి రెఫరెన్స్ మీద కొండపైకి కారు అనుమతించారు. ఈ యొక్క దొంగతనానికి సహకరించినటువంటి అధికారుల పైన చర్యలు తీసుకోవాలి. చింతపండుకే రక్షణ లేనప్పుడు మరియు స్వామివారి యొక్క బంగారానికి రక్షణ ఉన్నదా ?? ఎన్ని రోజుల నుండి ఈ యొక్క దొంగతనం జరుగుతుంది అని ప్రశ్నించారు. దొంగతనం చేసినటువంటి వ్యక్తులకు ఫోన్ కాల్ లిస్ట్ బయట పెట్టాలి ఆ యొక్క గోదాంలో సీసీ కెమెరాలు లేకపోవడం ఉన్న కెమెరాలు బంద్ చేయడం అనేది వీళ్ల యొక్క అవినీతికి సాక్ష్యం. ఇంత పెద్ద దేవస్థానంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు లేవు. 500 కెమెరాలు దేవస్థానానికి అప్రూవల్ అయినా కూడా ఎందుకు వాటిని బిగించడం చేస్తలేరు. దానికి అడ్డుపడుతున్న ఆలయం అధికారి ఎవరో చెప్పాలి. ఇందుకేనా కొండపైకి రాత్రిపూట భక్తులను అనుమతించకుండా ఉన్నది. భక్తులు రానీయకుండా ఈ దోపిడీలు చేస్తున్నారా అని ప్రశ్నించారు.ఈ దొంగతనం యొక్క విచారణ పారదర్శకంగా జరగకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు సత్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, మందోజు నరేష్,బుచ్చిబాబు, ఆలేటి కర్ణ నల్ల వాసుదేవరెడ్డీ, శివ,సురేష్ , నరేష్, దేవ, సాయి, అజయ్, ప్రవీణ్ , శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల ఫౌండేషన్ చైర్మన్ దంపతుల పెళ్లి రోజు శుభాకాంక్షలు తెల్పిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కంటేస్టెడ్ కౌన్సిలర్ మల్లెల ఫౌండేషన్ చైర్మన్ ఆలేరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్-సరిత దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి వారికి పెళ్ళి రోజు శు భాకాంక్షలు తెలియ జేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేసిన మల్లెల శ్రీకాంత్ సరిత దంపతులు.

# సిపిఐ పల్లివాడ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శిగా జంపాల అంజయ్య, సహాయ కార్యదర్శిగా కళ్యెం బిక్షం ఏకగ్రీవం...







**తొలి అక్షరం/రామన్నపేట మే 28:** సిపిఐ పార్టీ పల్లివాడ గ్రామ 15వ మహాసభలో పల్లివాడ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శిగా జంపాల అంజయ్యను, సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ తెలియజేసారు ...జంపాల అంజయ్య ఇంటి ఆవరణలో జరిగిన సిపిఐ పార్టీ 15వ గ్రామ మహాసభ సిపిఐ సీనియర్ నాయకులు కళ్యెం దశరథ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ లు హాజరై మహాసభలో పల్లివాడ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శిగా జంపాల అంజయ్యను, సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేసారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో పరిపాలన అస్థవ్యస్థంగా ఉందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు మంచిగనే ఉన్నా వాటి అమలు విషయంలో పేదవారికి అన్యాయం జరగకుండా చూడాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అసలు ఇల్లులేని వారికి మొదట ఇవ్వాలని, ఫించన్లు అప్లై చేసుకున్నా చాలా మందివి ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన ఇవ్వాలని, గత ప్రభుత్వం 10ఏండ్లు పాలించినా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులు ఇప్పుడు అందరికి ఇవ్వడం సంతోషదాయకమని, సన్నబియ్యం గ్యారంటీ పథకాలలో లేకున్నా అమలు చేస్తున్నారని, రాజీవ్ యువ వికాస్ తో యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేయడం మంచిదేనని, ఉన్న బడ్జెట్ తో ప్రభుత్వాన్ని నడుపుతూ, బడ్జెట్ తక్కువ ఖర్చు ఉన్న పథకాలను అమలు చేస్తూ, ఎక్కువ బడ్జెట్ ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేసినా చాలు గాని, నిజమైన పేద లబ్దిదారులకు చేరేలా ఉండాలని, పథకాలు అనేవి అవసరమైన వారికోసం పెట్టేలా ఉండాలని తద్వారా బడ్జెట్ కూడా తక్కువ అవుతుందని, అంతేగానీ పథకాలు పెట్టిన తర్వాత లబ్ధిదారులను ఎంచుకోవడం సరైనది కాదని తద్వారా అవసరం ఉన్నవారికి పథకాలు చేరే అవకాశం ఉండదని ఇది అందరు గమనించవలసిన విషయమని వారు ప్రభుత్వానికి సూచించారు.. ఈ మహాసభలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రచ్చ యాదగిరి, ఏనూతుల రమేష్, కడమంచి జగన్నాథం, రామచంద్రం, యాదగిరి, యాదయ్య, నర్సింహ్మ, కళ్యెం రాజు , సీతారాములు, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు..

## చింతపండు దొంగలను, సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే28:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండపైన దేవస్థానం ప్రసాద విక్రయశాలలోని గోదాం నుండి పది బస్తాల చింతపండు దొంగతనం చేస్తూ పట్టుబడిన సురక్ష ఉద్యోగులు పైన పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. ఈ దొంగతనానికి సహకరించిన ఉద్యోగస్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల దేవస్థాన ఈవో ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు యాదగిరి దేవస్థానంలో లేని దొంగతనాలు ఇప్పుడు కొత్తగా జరుగుతున్నాయని, దీనికి సహకరించిన దేవస్థానం ఉద్యోగులను సస్పెండ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో చింతపండుతో పాటు ఇంకా ఇతర అంశాలపై విచారణ చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో దేవపూజ అశోక్, ఆరె శ్రీధర్, ముక్కెర్ల సతీష్ యాదవ్, కోన్యాల నరసింహారెడ్డి, దండబోయిన వీరేశం, శారాజీ రాజేష్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి కేహేచ్ఆర్ ఫౌండేషన్ నుంచి 5వేల ఆర్థిక సహాయం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామంలో జోగు లక్ష్మి అనారోగ్య కారణంగా మరణించారు వారి కుటుంబాన్ని గ్రామ తాజామాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ఆశీస్సులతో కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహాయంతో 5000? రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, సెక్రటరీ జనరల్ శ్రీనివాస్,బిఆరెస్ మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జోగు రామచంద్రయ్య, సీనియర్ నాయకులు జోగు స్వామి,బొంత విఘ్నేశ్,చుంచు నర్సయ్య, కుమ్మరి కుంట్ల యాదగిరి,చుంచు రాజయ్య, చుంచు లక్ష్మయ్య,ఊదరి మల్లయ్య, దుప్పెల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# కులరహిత సమాజం కావాలని కోరుకున్న వ్యక్తి సావర్కర్

● డాక్టర్ నాగరాజు కందుల..



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 28:** స్వాతంత్ర్య సమరయోధులు, రచయిత, కవి వినాయక్ దామోదర్ సావర్కర్ 142వ జయంతిని నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో మానుకోట లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ సావర్కర్ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారితో పోరాడి ఎన్నో ఏళ్ళు జైలు శిక్షణ అనుభవించి జైల్లో ఉన్న ఖైదీలలో కూడా స్వతంత్ర్య కాంక్షను రేకెత్తించిన ఒక స్వాతంత్ర్య వీరుడని,సావర్కర్ అస్పృశ్యతను,కుల వ్యవస్థను, వ్యతిరేకించారని, కుల వ్యవస్థ హిందూ సమాజాన్ని దూరం చేస్తున్నదని, అన్ని కులాల హిందువుల కోసం ఒక భోజనశాలను ప్రారంభించి ,మహర్ కులానికి చెందిన వ్యక్తి చేత అన్నివర్గలవారికి భోజనాన్ని వడ్డింపజేసి కులాంతర భోజనాలు,మహిళలు బహిరంగంగా ఉపన్యాసాలు ఇవ్వడం వంటి వాటిని ప్రోత్సహించారని,1930 లో సావర్కర్ మొదటి పాన్-హిందూ గణేష్ చతుర్థిని నిర్వహించి ఈ ఉత్సవాలకు అనగారిన వర్గాలవారిచేత భక్తి గీతాలు, కీర్తనలు చేయించి,ఈ భక్తి గీతాలు,కీర్తనలు చేసిన వారికి ఉన్నత కులాలకు చెందిన వారిచేత పూలమాలలు వేయించారని, 1931లో రత్నగిరిలో పతిత్ పవన్ ఆలయం స్థాపించి ఆలయంలో అన్ని కులాల వారికి ప్రవేశాలను ఎర్పటుచేసారని.ఆయన కళ్ళల్లోకి చూసిన ఏ వ్యక్తి అయినా స్వాతంత్ర వీరులవుతారని ఆయనతో కరచాలనం చేస్తే శరీరంలో ప్రకంపనాలు వచ్చి దేశభక్తులు అవుతారని! వారితో మాట్లాడితే చాలు విప్లవ వీరులు అవుతారని ఆయనే స్వాతంత్య వీర్ సావర్కర్ కీర్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి కురియావుల గంగాధర్, కోశాధికారి మైస రోహిత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ భోనగిరి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రెటరీ వొబ్బిలిశెట్టి రామకృష్ణ, భారత్ వికాస్ పరిషత్ సీనియర్ సభ్యులు పున్నం చంద్ మల్పాని,ధర్మజాగరణ జిల్లా ప్రముఖ్ రాణా శంకర్,శోభన్ బాబు, ప్రశాంత్ ,మాస్టర్ మైస రుద్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై సమీక్ష సమావేశం






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 28:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,లతో కలిసి హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ,యువకుల ఆర్థిక అభివృద్ధి,ఉపాధి కల్పన సంక్షేమ కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం రాజీవ్ యువ వికాసం అని ఇప్పటికే ప్రభుత్వం సూచించిన ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వే చేసి వెరిఫికేషన్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, మొదటి విడుతలో 50 వేల నుండి 1 లక్ష రూపాయల వరకు, సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, అట్టి ప్రొసీడింగ్స్ కాపీలు జూన్ 2 నుండి 9 వరకు అందచేయుటకు యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు,రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నుండి ప్రారంభమై సెప్టెంబర్ వరకు ఐదు విడతల్లో సుమారు 6250, కోట్ల నిధులతో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పన కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు, రాష్ట్రంలో నిరుద్యోగం రూపుమాపడానికి ప్రభుత్వ చిత్తశుద్ధితో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని అన్నారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు ఎం.నరసింహస్వామి, శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖల అభివృద్ధి సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి పాల్గొన్న మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్..




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 28:** బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి,మిషన్ భగీరథ,మహిళా,శిశు,దివ్యాంగుల మరి యు వయోవృద్ధుల సంక్షేమ శాఖలపై సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క తో కలిసి పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి, ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ మరియు ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అథ్లెటిక్స్‌లో దాట్ల హైస్కూల్ విద్యార్థులకు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం

● హెచ్ఎమ్ కొమ్మవరపు కృష్ణయ్య



**తొలి అక్షరం/దంతాలపల్లి మే 28:** మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో భాగంగా నిర్వహించిన పోటీల్లో దంతాలపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల విద్యార్థులు సొంత అన్న చెల్లెల్లు చిత్తలూరి వేణువర్ధన్ 7వ,తరగతి, ఐశ్వర్య 6వ,తరగతి,ఇద్దరూ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రికార్డు సృష్టించారు. జింఖానా గ్రౌండ్ సికింద్రాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాదించారని పాఠశాల హెచ్ ఎం కొమ్మవరపు కృష్ణయ్య పత్రిక ప్రకటనలో తెలియ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పాఠశాల పిడి సాయికుమార్ నిరంతరం పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ఎవరికీ ఏ ఆట అంటే ఇష్టమో తెలుసుకొని, తల్లి దండ్రుల సహకారంతో మంచి శిక్షణ ఇవ్వడం జరిగిందని, మన ప్రభుత్వ పాఠశాలో పిల్లలు చదుకోవడం వల్ల చదువు క్రమశిక్షణ తో పాటు ఆటల్లో ప్రతిభ కనపరుస్తూ ఉత్తమ విద్యార్థులుగా ఎదుగుతున్నారని, గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పీడీ సాయి కుమార్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమకుమార్, రామయ్య, రోషిణి, యాక స్వామి, మాధవి, రిషిత, గ్రామ పెద్దలు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

# యుగపురుషోడా ఏమని పొగడుదును.!!

● ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని..

● కవి రచయిత బొమ్మిడి వినోద్ రెడ్డి..జాలువారిన కవితసంపుటి..




**తొలి అక్షరం/నెల్లికుదురు/మే 28:** విశ్వ విఖ్యాత సార్వభౌమ నటరత్న పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా నెల్లూరు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన శ్రీ వివేకానంద సాంస్కృతిక సమితి అధ్యక్షులు కవి రచయిత బొమ్మిడి వినోద్ రెడ్డి ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకొని అందించినటువంటి కవితా రచన. ఏమని పొగుడుదురు ఓయుగ పురుషుడా,!!దేవుడు ఎలా ఉంటాడో ఎవరికీ తెలియదు కానీ, ఒక రాముడివై ఒక భీముడివై ఒక శివుడు వై ఒక దేవుడివై, తెలుగు ప్రజల్లో గుండెల్లో ఆత్మాభిమానివాయి, బ్రహ్మ బ్రహ్మ ఈశ్వరువై వీరబ్రహ్మేంద్ర శ్రీకృష్ణుడు నీవై కృష్ణరాయల కీర్తి వైభవాన్ని వై, దారకనోడివై దుర్యోధనుడువై, అమ్ముల కురిపిన అల్లూరి వై కట్ట బ్రహ్మన్న వై, కలియుగ దైవమై వెంకటేశ్వరుడువై జానపద చిత్రాల జావలి వై, నవ మాసాలలోనే రాజకీయ దురందుడివై, ఆటగాని నీవే వేటగానివి నీవే డ్రైవర్ రాముడు, నీవే తెలుగుజాతి ఇలవేల్పు నీవై, నీ మాట మధురం నీ మనసు నిర్మలం మరుజన్మ ఉన్నదో లేదో, ఈ ఈ జన్మలోనేఅన్ని జన్మల హర జన్యుడయవు నీ కీర్తి భూమి ఆకాశం సూర్య చంద్రులు ఉన్నత వరకు నీ కీర్తి దీప్తులు విరజిల్లుతోనే ఉంటాయి దేవుళ్ళందరూ యుగానికి ఒకే అవతారం ఇత్తారు, ఒకే జన్మలో అన్ని అవతారాలు ఎత్తిన ఓ యుగపురుషుడా నిన్ను నేను ఏమని పొగుడుదును.. ఇగ యుగాల నువ్వ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కళ తపస్వి కళా రంగంలో ఆరితేరిన ఓ యుగపురుషుడా మరో జన్మలో నీవే తెలుగు సాహిత్యంలో జన్మించాలని కోరుకుంటూ...

# సిటీ కేబుల్ రాకేష్‌కు పితృవియోగం

● రాకేష్‌ని పరామర్శించిన బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 28:** అనారోగ్యంతో మరణించిన షాద్ నగర్ సిటీ కేబుల్ రాకేష్ తండ్రి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బీఆర్ఎస్ యువ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ అనంతరం రాకేష్ ని ఓదార్చి, ఈ క్లిష్ట సమ యాల్లో మనో ధైర్యంతో ఉండాలని కోరారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 28:** మహబూబాబాద్ పట్టణ వాస్తవ్యులు ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు, సామాజిక గిరిజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ -లక్ష్మి దంపతుల కూతురు చి : విహారిక,సుమన్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపెల్లి ఉపేంద్రం, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవ రావు,ఆత్మ చైర్మన్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లూ సుధాకర్ రెడ్డి, ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు ఇనుగుర్తి సుధాకర్,టీఎన్జీవో అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రామ్మూర్తి,ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపల్లి శ్రీనివాస్,టూవీలర్ అసోసియేషన్ అధ్యక్షులు మంద విక్రమ్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహాయం



**తొలి అక్షరం/కొందుర్గు, మే 28:** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం చెరుకుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇప్పలపల్లి నరసింహులు సోదరుడు ఇప్పలపల్లి కృష్ణయ్య భార్య ఇప్పలపల్లి పద్మమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందించారు. అలాగే కోందుర్గ్ మండల్ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ , జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి చెరుకుపల్లి సర్పంచ్ ప్రేమ్ కుమార్ పాల్గొని మరణం పట్ల చింతిస్తూ..వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ... ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భుతిని తెలియజేశారు.... పాల్గొన్నవారు వార్డ్ మెంబర్ యన్ రమేష్ , సందీప్ కుమార్ , గ్రామ అధ్యక్షుడు నర్సింలు , జాకారం నరసింహులు, తుమ్మలపల్లి రామస్వామి , చిట్యాల చెన్నయ్య , వడ్డే చిన్నయ్య , వడ్డే శీను , వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ మాదిగ జాతికి గర్వకారణం



**తొలి అక్షరం/మహా ముత్తారం, మే 28 :** దళిత వర్గాల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల పోరాటయోధుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గర్వకారణమని మండల బీఆర్ఎస్ యువజన నాయకులు పంగ సంపత్ అన్నారు. మూడు దశాబ్దాలు అనిర్విరామ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు తీసుకోవడం పట్ల దళిత జాతులు హర్షం వ్యక్తం చేస్తున్నాయని సంపత్ తెలిపారు.

# కమ్ముకున్న మేఘాలు అమ్ముడుపోని వరి ధాన్యం

- ఆవేదనలో నిమ్మగూడెం అన్నదాత

**తొలి అక్షరం/మహా ముత్తారం, మే 28:** మండలంలోని నిమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలో, కురిసే అకాల వర్షాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం చేతికందే, సమయంలో అకాల వర్షాల వలన కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం అమ్ముడుపోక, సమయానికి లారీలు, బార్ధాన్లు అందక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కురిసే అకాల వర్షాల వలన చేతికందిన పంట సకాలంలో అమ్ముడు పోతదో పోదో అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు వర్షం వస్తుం దో అని ఆందోళన చెందుతున్నా రు.ఇప్పటికైనా రైతుల ఆవేదన ను అర్థం చేసుకొని తగినన్ని లారీలు, బార్ధాన్లు సకాలంలో పంపించి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అధికారులను,ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, సేకరణ రవాణాపై జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

- రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది
- ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 28:** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు,సేకరణ రవాణా పై కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు, రైతులు అధైర్యపడవదని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలని,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు,బుధవారం ఆయన జిల్లాలోనీ మరిపెడ మండలం తండ ధర్మారం, పెద్ద వంగర మండలం పోచంపల్లి, గంట్లకుంట , చిట్యాల, తొర్రూరు మండలం మాటేడు గ్రామలలోనీ ధాన్యం కొనుగోలు, కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు,ఈ సందర్భంగా ఆయన జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన అందుకు అనుగుణంగా కేంద్రాల నిర్వహణ చేశామని, రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయుటకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు, అదనపు కలెక్టర్,తాను స్వయంగా తిరగడం జరుగుతుందన్నారు,ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని ఆయన సూచించారు,రానున్న ఒకటి రెండు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు,టార్పాలిన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు,సివిల్ సప్లై, సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర సంస్థల ఆధ్వర్యంలో నడిచే కొనుగోలు కేంద్రాలలో లక్ష్యానికి చెరువలో ఉన్నామని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని కోరారు, ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్నచోట సంబంధిత అధికారులతో ఆయన స్వయంగా మాట్లాడి వెంటనే ధాన్యాన్ని తరలించుటకు తగు ఆదేశాలు జారీ చేశారు,రైతులకు సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా వారి ఖాతాల్లో జమ అయ్యేవిధంగా సంబంధిత శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,చివరి దశలో ఉన్న ధాన్యం కొనుగోళ్లు, సేకరణ రవాణా తదితర అంశాలపై అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, కేంద్రాల నిర్వహకులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వ ర్లు, సంబంధితమండలాల తహసీల్దారులు సంబంధిత శాఖ సిబ్బంది ఉన్నారు.

---





## హుజురాబాద్‌లో ఎక్సైజ్ తనిఖీలు

- వైన్స్ దుకాణంపై కేసు, ఇద్దరు బెల్టు దుకాణదారులు అరెస్ట్

**తొలి అక్షరం/హుజురాబాద్,మే 28:** కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు , జిల్లా ఎక్సైజ్ అధికారి పర్యవేక్షణలో బుధవారం హుజురాబాద్ మండలంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్లు, మరియు సిబ్బంది కలిసి 9 మద్యం దుకాణాలను పరిశీలించారు.ఈ తనిఖీలలో భాగంగా, హుజురాబాద్‌లోని నాగేంద్ర వైన్స్ (G.NO KRNO 68) దుకాణంలో రోజువారీ అకౌంట్ రిజిస్టర్ సరిగా నిర్వహించనం దుకు గాను ఆ షాపుపై టెక్నిక ల్ కేసు నమోదు చేశారు.అనంతరం, హుజురాబాద్ మండలంలోని అక్రమ మద్యం అమ్మకాలపై దృష్టి సారించి, బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించారు. బోర్నపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న కేశినేని శ్రీనివాస్ను పట్టుకొని కేసు నమోదు చేశారు. అలాగే, కనుకులగిద్ద గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అనూరి ఇజ్జగిరిని కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.అక్రమంగా మద్యం అమ్మకాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, హుజురాబాద్ తాళ్లపెల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్టేషన్ హుజురాబాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొమురవెల్లి హరి ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక


- పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**తొలి అక్షరం/హుజురాబాద్,మే 28 :**హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆర్య వైశ్య ముద్దు బిడ్డ, ప్రముఖ సంఘ సేవకులు కొమురవెల్లి హరి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం జరిగింది.పట్టణ ఆర్య వైశ్య సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, సంఘ నాయకులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన హరి ప్రసాద్‌ను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సన్మానంలో సుద్దాల హరి శంకర్, గర్రెపల్లి శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, నూక శ్రీనివాస్, శశిధర్, శివ తదితర ప్రముఖ ఆర్య వైశ్య నాయకులు పాల్గొని హరి ప్రసాద్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరి ప్రసాద్ సేవలు పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, వాకింగ్ అలవాటును ప్రోత్సహించడానికి దోహదపడతాయని ఆర్య వైశ్య సంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**తొలి అక్షరం/గంగాధర, మే 28:** కరీంనగర్ జిల్లా చొప్పదండి బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈడుగు అంజయ్య కుమారుని వివాహం గంగాధరలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరుగగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.అయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఆజ్జు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కన్నం సాగర్, ప్రభాకర్‌లు ఉన్నారు.



---

# ఇది యుద్ధం కాదు ఆపరేషన్: బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్

- షాద్ నగర్‌లో తిరంగా ర్యాలీ ఘనంగా విజయవంతం
- ఖబర్దార్ పాకిస్తాన్ గూండాల్లారా అని నినాదాలతో హెూరెత్తిన ర్యాలీ
- పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున విచ్చేసిన దేశభక్తులు







**తొలి అక్షరం/షాద్ నగర్, మే 28:** షాద్ నగర్ నియోజక వర్గంలో పార్టీలకు అతీతంగా భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు షాద్ నగర్ నియోజక వర్గంలో ఉన్నటువంటి కులసంఘాలు బీసీ సేన టీచర్స్ అసోసియేషన్ లాయర్స్ అసోసియేషన్ మానవహక్కుల సంఘం బిజెపి, కాంగ్రెస్ , తెరాస, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ తదితర సంఘాలు హాజరై పెద్దయెత్తున షాద్ నగర్ చౌరస్తా నుండి ఛత్రపతి విగ్రహ దగ్గర నుండి తిరిగి కాలేజ్ రోడ్ నుండి మళ్లీ చౌరస్తా వద్దకు పెద్ద ఎత్తున పాకిస్తాన్ గుండాల్లరా కబర్దార్ అంటూ నినాదాలు చేస్తూ రావటం జరిగింది చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్టేజి మీద బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి షాద్ నగర్ ఇంచార్జ్ అందె బాబయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి రిటైడ్ ఆర్మీ శ్రీనివాస్ రెడ్డి, భాజపా పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ అసెంబ్లీ అధ్యక్షులు శేఖరప్ప వరలక్ష్మి, జయ స్వాతంత్ర్య సమర యోధులు నాగిళ్ల గోపాల్ ఆర్య వైశ్య సంఘం మలిపెద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది భారత సైనికులు చేసింది యుద్ధం కాదు ఆపరేషన్ అన్న విషయం గుర్తుపెట్టుకోవాలి ఆపరేషన్ అంటే దెబ్బ తగిలిన చోటనే ట్రీట్మెంట్ ఇవ్వటం అందుకే ఆపరేషన్ సింధూర్ తో మన భారతీయులను చంపిన పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపి భారతసైనికులు విజయం సాధించారని వారు అన్నారు. ఆపరేషన్ సింధూర్ ని భారత్ ప్రధాని నరేంద్ర మోదీ మహిళల చేతిలో పెట్టి పాకిస్తానీ ఉగ్రవాదులు ప్రాణాలను తియ్యటానికి మా దేశ ఆడవాళ్ళ శక్తి చాలు అని నిరూపించాడు అదే కాకుండా హిందూ ముస్లిం బేధాలు లేవు మాకు అని నిరూపించాడు.ఈ కార్యక్రమంలో న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, మురళి చెట్ల వెంకటేష్, వంశీ కృష్ణ, ప్యాట అశోక్, కూర్మయ్య మనోహర్ ప్యాట శ్రీకాంత్ జలజ శంకర్ మమత తదితర దేశ భక్తులు పాల్గొన్నారు.

---

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే29:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు కాపుల కనపర్తి సంగెం మండలము, వసంతపురం వరంగల్ మండలాల్లో పర్యటించి వైద్యాధికారులను వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు.అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు.క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని కోరినారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు.వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది.సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండలు, వర్షం తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి కాలానుగుణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, డాక్టర్ మోహన్ సింగ్, స్థానిక పల్లె దవఖాన డాక్టర్లు , సీసీ నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి !

వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల ను గమనిస్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు. కేవలం వరిపైనే ఆధారపడకుండా కూరగాయలు, పళ్లతోటల పెంపకం,పాడిపశు వుల పెంపకంపైనా శ్రద్ధ పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలి. బ్యాంకులు కొర్రీలు లేకుండా రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు మారాలి. వారికి వ్యవసాయశాఖ పరంగా అన్ని సూచనలు, సలహాలు అందాలి. అన్నింటికిమించి బీమా సౌకర్యం అందించాలి. ఇలా చిన్నిచిన్న సాయాలుచేస్తే రైతాంగం మరింతగా కష్టపడి దేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యం కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ముందునుంచి పంటల దిగుబడి పెరుగుతూ వస్తోంది. రైతులు చెమటోడ్చి పంటలు పండిస్తున్నా ఆర్థికంగా మాత్రం ఎదగడం లేదు. పంటలు బాగా పండాయనడానికి ధాన్యం రాశులే దీనికి నిదర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంతగా ధాన్యం దిగుబడి అయ్యిందో గమనించాలి. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగితున్నారు. ఉచిత విద్యుత్‌కు తోడుగా, అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. తెలంగాణ కూడా ఇప్పుడు వ్యవసాయికంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్థానం లో నిలిచిందని సిఎం రేవంత్ అన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు అంటున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిం దని భారత ఆహార సంస్థ గతంలో చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత ఎలా ఉన్నా, ధాన్యాగారంగా మారడానికి అన్నదాతల కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయం లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేధోమథనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందిం చింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్ట పోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపు తున్నారు. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యాగారంగా,యావద్దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. ఈ విజయం వ్యవసాయరంగ పురోభివృద్ధిలో సాధించిన మైలురాయిగా చూడాలి. అయితే ఉభయ రాష్ట్రాల్లో కరువులు, వలసలతో కొండంత కష్టాలతో కుమిలి పోయిన అన్నదాతల జీవితాలు మాత్రం గట్టెక్కడం లేదు. రైతుభరోసా పెట్టుబడి సాయంతో పాటు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరా అవుతున్నా అనేక కష్టాలను ఈదాల్సి వస్తోంది. అన్నింటికి మించి పండించిన పంటలకు గిట్టుబాటు



ధరలు దక్కక పోవడం, సకాలంలో కొనుగోళ్లు చేయకపోవడం వంటి సమస్యలు పరిష్కారం కావడం లేదు. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదాతలకు భరోసా దక్కింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది. ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందించారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించినట్లు ప్రకటించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండని కూడా సూచించారు. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టాలి. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. అప్పుడే కొన్ని సమస్యలయినా తీరుతాయి. రైతులకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం, కూలీల సమస్యను అధిగమించడం కూడా ముఖ్యం.

# ఆర్టీసీని గట్టెక్కించడం అందరి బాధ్యత

### కార్మికులను కాపాడుకోవడమూ ముఖ్యమే



**హైదరాబాద్,మే28:** నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడం కోసం ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కరిమింగిన వెలగపండులా ఆర్టీసీ రోజురోజుకూ కుదేలవుతోంది. ప్రస్తుత నష్టాలను చార్జీల ద్వారా గట్టెక్కించడం అసాధ్యం. దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు కూడా ఆర్టీసికి గుదిబండగా మారాయి. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ మరింత నష్టాల్లోకి దిగజారింది. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకాడరాదు. అదేపనిగా టిక్కెట్ ధరలు పెంచినా గట్టెక్కించడం అసాధ్యం. ఆర్టీసిని లాభాల్లోకి తీసుకుని రావడంతో పాటు, కార్మికులకు కాపాడుకునే బాధ్యత యాజమాన్యంపై ఉంది. అయితే ఎండిగా సజ్జన్నార్ బాధ్యతలు తీసుకున్న తరవాత గతంకన్నా మేలనే చెప్పాలి. అనేక విధాలుగా ఆర్టీసీని గట్టెక్కించే చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా చిన్న అవకాశం వదలకుండా కృషి చేస్తున్నారు. ఆర్టీసీని రక్షించుకునే ప్రయత్నంలో కార్మికుల జీవితాలకు కూడా భరోసా కల్పించి ముందుకు సాగాల్సి ఉంది. ప్రజలకు ఉత్తమ, మెరుగైన రవాణా సౌకర్యాలు, బస్సుల్లో అధికరద్దీని తగ్గించడం, అనుకూలమైన, అందుబాటు టికెట్ ధరలు, ఎక్కువ సంఖ్యలో బస్సులు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సాగుతున్నది. ఆర్టీసీ రక్షణతో పాటు,కార్మికుల పక్షాన కూడా ఆలోచనతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించాల్సి ఉంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోని వివిధ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాయి. వాటిని పాక్షికంగా లేదా పూర్తిగా ప్రైవేటీకరించే దిశగా ప్రయత్నిస్తున్నాయి. అనేక సంక్షేమ పథకాల అమలు వల్ల ఎప్పటికప్పుడు నిండుకుంటున్న ఖజానాతోపాటు, ఆర్థిక మాంద్యం దెబ్బతో బడ్జెట్ లెక్కలను నేల మీదకు దించక తప్పలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదనేది ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. మారిన పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టుకు పూర్తిగా ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడుతున్న వారు మినహా మిగిలిన జనం పెద్దగా ఇబ్బంది పడటంలేదు. ఆర్టీసీని కూడా ఏదో రకంగా గట్టెక్కించి లాభాల్లోకిరాకున్నానస్టాలు రాకుండా చూడగలగాలి. ఇది ఏ ఒక్కరిద్దరి సమస్యనో కాదు. 50వేల మంది కార్మికులు, వారి కుటుంబాలతో ముడిపడి ఉన్న అంశం. నిబద్ధతతో పని చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్‌మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు– పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలు ఇచ్చామని వీసీ సజ్జనార్ వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి వైద్య పరీక్షలు చేశామని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య టెస్టుల ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందన్నారు. అలాగే, మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పని భారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని.. సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయి.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని వీసీ సజ్జనార్ చెప్పారు. అలాగే, ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వీసీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగులు, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగా, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

# అస్తవ్యస్తంగా ముంబై డ్రైనేజీ వ్యవస్థ

- భారీ వర్షం పడితే సముద్రం తలపించేలా వీధులు
- పాలకులు చిత్తశుద్ధి లోపంతో ప్రజలకు అవస్థలు



**ముంబై,మే28:**ముంబై మహానగరంలో ఏటా వర్షాలు వస్తే నరకం చూడాల్సిందే. చిన్నపాటి వర్షం అయినా చిగురుటాకులా వణికిపోతుంది. అలాంటిది సాధారణం కన్నా రెండు వారాల ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు 107 ఏళ్ల నాటి రికార్డులను చెరిపివేస్తూ కురిపించిన కుండపోతతో దేశ ఆర్థిక రాజధాని అతలాకుతలమైంది. ఎంతటి మహానగరమైనా వరుణుడు కన్నెర్ర చేస్తే నడిసంద్రంలా మారుతున్న తీరు మన పాలకుల ముందుచూపు లేమికి నిదర్శనంగా నిలిచిపోతోంది. గతంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విజయవాడ... ఇలా ఎన్నో ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. 2021లో ఇదే ముంబై నగరం భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా భారీ వర్షాలు కురిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణుల కమిటీలు పలు సిఫార్సులు చేశాయి. కానీ, పాలకులు వాటిని అమలు చేయకుండా బుట్టదాఖలు చేయడం వల్లనే ఇటువంటి నష్టాలు తిరిగి సంభవిస్తున్న పరిస్థితి. ప్రధానంగా ఆక్రమణలు, డ్రైనేజీ వ్యవస్థ అల్లకల్లోలం చేస్తున్నాయి. ఆర్థిక నగరానికి ఆదాయం ఉన్నా దానిని బాగు చేసే ఆలోచనలో పాలకులు లేరు. ఎవరు అధికారంలో ఉన్న ముంబై అతలాకుతలం కావాల్సిందే. మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ చూపకపోవడం నగరాలు, పట్టణాలు నీట మునకకు కారణమవుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజిలు తదితర మౌలిక వసతులు కల్పించి, నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఇప్పటి–కై–నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భుజంభుజం కలపాలి. ప్రకృతికి అనుకూలంగా ఉండే ప్రాజెక్టులను రూపొందించడం, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం, నూతన నగరాల నిర్మాణంలో, ఉన్న నగరాల విస్తరణలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం లాంటి చర్యలు అత్యావశ్యకం.ఈ ఏడాది 16 రోజులు ముందుగానే రావడం గత 75 ఏళ్లలో ఇదే తొలిసారి. మునిగిన రహదారులు, భూగర్భ మెట్రో లైన్లు, రైల్వే స్టేషన్లతో నగర జీవనం స్తంభించిపోయింది. రోడ్డు, రైలు, విమాన సర్వీసులకూ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎల్లో అలర్ట్‌ను జారీచేయడం ద్వారా ఈ స్థాయి వర్షాలను అంచనా వేయడంలో భారత వాతావరణ శాఖ విఫలమైనట్టే! గతంలో వయనాడ్‌లో భారీ వర్షాలతో కొండచరియల బీభత్స సమయంలోనూ వాతావరణ శాఖ వైఫల్యం మనమెరిగిందే! ఇంతటి భారీ వర్షపాతానికి సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు ప్రధాన కారణమని ఐఎండి చెబుతోంది. ధారాపాతంగా రాత్రంతా కురిసిన 200 మిల్లీమీటర్లకు మించిన వర్షపాతం ముంబైని ముంచెత్తింది. పొరుగున ఉన్న కొలాబాలో సోమవారం 295 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం 1918 నాటి రికార్డు 279.4 మిల్లీమీటర్లను తిరగరాసింది. దక్షిణ ముంబైలో 13 గంటల్లోనే 252 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ వర్షాలు ప్రభావం చూపాయి. కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన పది రోజులకు మహారాష్ట్రకు రావాల్సి ఉండగా 24 గంటల్లోనే ఇక్కడ ప్రతాపం చూపాయి. సాధారణంగా ఏటా జూన్ 11న ముంబైలో రుతుపవనాలు ప్రవేశిస్తాయి. వాతావరణ శాఖ మరింత అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా నష్టాల తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం అమలుకు అమెరికాలాంటి అగ్రరాజ్యాలు చేతులెత్తేయడం, పర్యావరణ పరిరక్షణకు చేసిన తీర్మానాల అమలుకు శ్రద్ధ చూపని ధనిక దేశాల తీరు ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను భారీగా పెంచేస్తున్నాయి. మూడో ప్రపంచ దేశాలకు పెనుముప్పుగా మారిపోతున్నాయి.ఏటా అంతక్రితం ఏడాదితో పోలిస్తే భారీ వర్షాలు నమోదవుతూనే ఉన్నాయని కేంద ఎర్త్ సైన్స్ విభాగం ఐదేళ్ల క్రితమే అంచనా వేసింది. కుండపోత వర్షాలు కురిసినా చెరువులు, వాగులు, వంకలు లాంటి సహజ సిద్ధమైన ప్రవాహ మార్గం ద్వారా గతంలో వెళ్లిపోయేవి. నగరాలు, పట్టణాల విస్తరణ, అక్రమార్కుల కబ్జాలు, వాటికి పాలకుల ప్రోత్సాహం... ఇవన్నీ నీటి ప్రవాహానికి ఎక్కడికక్కడ అడ్డంకులుగా వున్నాయి. గత ఏడాది విజయవాడను ముంచెత్తిన వరదలు కూడా ఇలాంటివే. ప్రకృతి వైపరీత్యాల నష్టాల తీవ్రతకు పాలకుల విధాన వైఫల్యమే ప్రధాన కారణం.

# కలియుగంలో భగవన్నామస్మరణమే

# ( ఆధ్యాత్మిక చింతన)


**తిరుమల,మే28:**కలియుగంలో భక్తి పారాయణం అన్నది భగవంతుడి కృప పొందడానికి ఉన్న ఏకైక మార్గం. తపస్సులు ఆచరించి భగవంతుడిని సాధించడానికి ఈ కలికాలంలో అసాధ్యం. నామస్మరణ ద్వారా అనుభూతి కలుగుతుంది. అది అనుభవించిన వారికే దాని మాధుర్యం తెలుస్తుంది. భగవన్నామ స్మరణ ఒక్కటే వారికి మోక్షదాయకమని వేదపురాణాలు చెబుతున్నాయి. సప్త వ్యసన పరులైనా చనిపోయేముందు రామనామ జపం చేస్తారు. నారాయణుడి పేరును తలుస్తారు. నారాయణ నామం పదేపదే ఉచ్ఛరించడం వల్ల నేరుగా వైకుంఠానికి చేరుకుంటామన్న భావన కారణంగా ఇలా చేస్తారు. అందుకే భగవంతుడు స్మరణతోనే సాక్షాత్కరించే యుగం ఇది. కలియుగంలో కేవలం మనస్సును లగ్నం చేసి స్మరించాలి. భగవంతుణ్ని చేరడానికి నామస్మరణే సులభమైన భక్తి మార్గమని మన పూర్వీకులు, మునులు సూచించారు. శ్వాస, ధ్యాసలను ఆ పరమాత్ముని నామ జపం మీదే ఉంచి



ఆయన్ని చేరడానికి ప్రయత్నించాలి. భజనలు, పారాయణాలు, పూజలు మాత్రమే చేయాల్సి ఉంటుంది. ప్రముఖ వాగ్గేయకారులంతా భగవంతుడి నామస్మరణలో తమదైన స్తోత్రాలు చేశారు. అన్నమయ్య, రామదాసు, త్యాగరాజు లాంటి వారంతా భగవంతుడిని ప్రేమతో ఆరాధించారు. నామస్మరణలు, భజనలు, ఆరాధనలు కేవలం భక్తిని మాత్రమే కాకుండా మనిషిలో ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం కలిగిస్తాయి. అనిర్వచనీయమైనా ఆత్మానందాన్ని ఇస్తాయి. మానసిక ఉల్లాసానికి కారణ మవుతాయి. ఆశావహదృక్పథం, ప్రేమతత్వం పెరుగుతంది. ఈ జీవితంలో భగవన్నామ స్మరణ ఒక్కటే ముక్తికి దగ్గరి దారి అని మహర్షులెందరో చాటి చెప్పారు. భగవంతుని అనుగ్రహం పొందడానికి, ఆయన ప్రేమను పొందడానికి ప్రేరణ భక్తి ఒక్కటే. భగవానుని ఆశీస్సులతో నిత్యజీవితంలో ఎదురయ్యే కష్టనష్టాల నుంచి ఉపశమనం పొందడానికి కూడా ప్రేరణ ఇస్తాయి. ఉన్నంతలో సంతృప్తిగా, సంతోషంగా, జీవన విధానాన్ని తీర్చిదిద్దుకునేందుకు ఆధ్యాత్మికత అన్నది దోహపడుతుంది.

# స్పిరిట్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం సరైనదేనా

## సందీప్ వంగా ఎందుకింతగా రియాక్ట్ అయ్యారు



అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ అనిపించుకున్న సందీప్ రెడ్డి వంగా అనూహ్యంగా వార్తల్లోకి వచ్చాడు. నిజానికి స్పిరిట్ సినిమా నుంచి దీపికా తప్పుకుందనే వార్త ముందు వెలుగులోకి వచ్చింది. దానికి దీపికా పెట్టిన కొన్ని కండిషన్స్ కారణమని కూడా అన్నారు. దీపికా పెట్టిన కండిషన్స్ నచ్చకపోవడంతో ఆమెను ప్రాజెక్టు నుంచి తప్పోమని కోరారని, దాంతో ఆమె వెళ్లిపోయిందని బయటకు తెలిసింది. అంతేకాదు, అనిమల్ సినిమాలో సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలో బోల్డ్ క్యారెక్టర్‌లో నటించిన తృప్తి డిమ్రీ స్పిరిట్‌లో హీరోయిన్ అంటూ సందీప్ రెడ్డి ప్రకటించాడు. అయితే అనూహ్యంగా ఈ వార్తలు వచ్చిన తర్వాత బాలీవుడ్‌లో స్పిరిట్ ఒక ఏ రేటెడ్ సినిమా అని, ఎక్కువగా బోల్డ్ సీన్స్, లిప్ లాక్‌లు ఉండడంతోనే దీపికా నటించలేనని బయటకు వచ్చిందని బాలీవుడ్ మీడియా పోర్టల్స్‌లో ప్రచారం మొదలైంది. దీంతో ఈ విషయం మీద ఫైర్ అవుతూ సందీప్ రెడ్డి ట్వీట్ చేశాడు. సినిమా కథ చెప్పి మిమ్మల్ని సినిమాలోకి ఆహ్వానించినప్పుడే ఒక సైన్ చేయని నాన్ డిస్‌క్లోజర్ అగ్రిమెంట్‌లోకి మీరు అడుగుపెట్టినట్లే, కానీ మీరు ఒక యంగ్ యాక్టర్‌ని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఆ సినిమా కథ బయటికి చెప్తున్నారని తెలిసింది. అక్కడే మీ క్యారెక్టర్ ఏంటో బయటపడుతుంది. ఇంకా ఈ ఫేక్ ఫెమినిజం ముసుగుతో ఏం చేయాలనుకుంటున్నారు? సరే, ఈసారి కథ మొత్తం చెప్పండి, నాకు ఏమీ ఫరక్ పడదు అంటూ ఆయన రాసుకొచ్చాడు. అయితే నిజానికి దీపికా పడుకోనే గతంలో ఎప్పుడూ వివాదాల జోలికి వెళ్లలేదు. ఆమె పలువురు హీరోలతో డేటింగ్ చేస్తుందనే వార్తలు వచ్చినా సరే, వాటిని ఖండించలేదు సరికదా, తర్వాత ఒక స్టార్ హీరోని వివాహం చేసుకొని రిలేషన్‌లోకి అడుగు పెట్టింది. ఆమెను వెనకేసుకొస్తూ ఇప్పుడు బాలీవుడ్‌లో ఆర్టికల్స్ రావడంతో దాన్ని పిఆర్ స్టంట్ అంటూ సందీప్ రెడ్డి వంగాతో సహా చాలామంది అభివర్ణిస్తున్నారు. అయితే ఇక్కడ తప్పు ఎవరిది అనే ప్రస్తావన వస్తే, ఎవరిదీ అని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చిన వారు ఎవరూ సినిమా మీద ఇలాంటి విషపు ప్రచారాలు చేయించలేదు. తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న సందీప్ రెడ్డి వంగా ఇమేజ్ మరికొంత డామేజ్ అయ్యే అవకాశం ఉంటుంది.

# తదుపరి సినిమాలపై మహేశ్ టీమ్ ఫోకస్




## • పలువురు దర్శకులను లైన్‌లో పెట్టినట్లు టాక్

గుంటూరు కారం సినిమా తర్వాత మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. ఇప్పటికీ ఈ సినిమా టైటిల్ ఫిక్స్ చేయలేదు. ప్రస్తుతానికి పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకి సమ్మర్ బ్రేక్ ఇచ్చారు. ఎప్పటిలాగే మహేష్ బాబు వెకేషన్‌కి వెళ్లిపోయాడు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత మళ్లీ షెడ్యూల్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు పూర్తవుతుంది, సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే విషయం మీద ఎవరికీ క్లారిటీ- లేదు. అయినప్పటికీ ఈ సినిమా పూర్తయిన తర్వాత మహేష్ బాబు ఎవరితో సినిమా చేయాలనే విషయం మీద ఆయన టీం ప్లానింగ్ రెడీ చేస్తోంది. నిజానికి ఈ సినిమా పూర్తి అయిన వెంటనే ఆయన ముగ్గురు దర్శకులను లైన్‌లో పెట్టారు. ముందుగా సందీప్ రెడ్డి డైరెక్షన్‌లో ఒక సినిమా చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు- చెబుతున్నారు. ఒకవేళ అప్పటికే సందీప్ రెడ్డి సిద్ధంగా లేకపోతే, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సినిమా సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఎందుకంటే కల్కి సినిమా తర్వాత ఆ సినిమా బాగా నచ్చడంతో మహేష్ బాబు స్వయంగా ఆయనతో సినిమా చేయడానికి ఆసక్తి చూపాడు. వైజయంతి మూవీస్‌తో అనుబంధం కారణంగా నాగ్ అశ్విన్ కూడా మహేష్ తో సినిమా చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే ఆ సమయానికి ఆయన కూడా అందుబాటులో లేకపోతే.. అప్పుడు బుచ్చిబాబు డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశం ఉంది. ప్రస్తుతానికి బుచ్చిబాబు రామ్ చరణ్ హీరోగా 'పెద్ది' అనే సినిమా చేస్తున్నాడు. అయితే మహేష్ కోసం తాను ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటు-న్నానని గతంలో కూడా ఆయన వెల్లడించారు. కాబట్టి రాజమౌళి సినిమా తర్వాత వెంటనే ఈ ముగ్గురిలో ఎవరో ఒకరితో ఒక సినిమా ప్లాన్ చేసే అవకాశం ఉంది.

# రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ



గుంటూరు కారం' సినిమా తర్వాత త్రివిక్రమ్ ఎవరితో సినిమా చేస్తాడు అనే విషయం మీద చాలా చర్చలు జరిగాయి. మొదట ఈ మాటల మాంత్రికుడు అల్లు అర్జున్‌కి కథ చెప్పాడు, దాదాపుగా అది ఫిక్స్ అయిపోయింది అనుకున్న తరుణంలో, అల్లు అర్జున్‌కి, కథ నచ్చకపోవడంతో ఆయన అట్లీతో సినిమా చేసేందుకు వెళ్లారు. ఇప్పుడు త్రివిక్రమ్ ఇతర హీరోలతో సినిమాలు చేసేందుకు ప్లానింగ్ చేసి, చివరికి వెంకటేష్ హీరోగా ఒక సినిమా ఫైనల్ చేశారు. ఇందులో హీరోయిన్‌గా రుక్మిని వసంత్ ని కూడా ఫిక్స్ చేశాడు. అయితే ఇప్పుడు ఈ మూవీకి సంబంధించిన మరో షాకింగ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం రామ్ చరణ్‌ను సంప్రదించగా, ఆ పాత్రలో నటించేందుకు చరణ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇక త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కనున్నది. ఇక ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాని ప్రకారం రామ్ చరణ్ తర్వాత సినిమా కూడా త్రివిక్రమ్ శ్రీనివాస్‌తోనే ఉండబోతోంది. ప్రస్తుతానికి రామ్ చరణ్ 16వ సినిమాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ సినిమా పూర్తియిన వెంటనే ఆయన వెంకటేష్ సినిమాలో నటించబోతున్నాడు. ఆ సినిమా పూర్తి అయిన వెంటనే త్రివిక్రమ్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో ఒక మంచి పాన్ ఇండియా సబ్జెక్ట్ రూపొందిస్తున్నారని తెలుస్తోంది. ఆ రకంగా రామ్ చరణ్ బ్యాక్ టు- బ్యాక్ ప్రాజెక్ట్స్ గురూజీ తోనే చేయబోతున్నాడు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇప్పటివరకు త్రివిక్రమ్ ఏ సినిమా చేసినా సితార ఎంటర్-టైన్‌మెంట్స్ లేదా హారిక హాసినితోనే చేసేవాడు. కానీ ఇప్పుడు రామ్ చరణ్‌తో చేయబోయే సినిమాకి కొత్త బ్యానర్ ఒకటి రంగంలోకి దిగబోతున్నట్లుగా తెలుస్తోంది.




## కమల్‌తో అనుబంధం

# మరువలేనిది

### - థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో శివరాజ్ కుమార్

తమిళ సూపర్ స్టార్ కమల్ హాసన్ కు ఎలాంటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో మనకు తెలిసిందే హీరోలో సైతం ఆయనకు పిచ్చ ఫ్యాన్స్ ఉన్నారు. ఇక ప్రజంట్ మణిరత్నం దర్శకత్వంలో 'థగ్ లైఫ్' మూవీ నటించాడు. త్రిష, శింబు వంటి స్టార్స్ అందరూ భాగం కాబోతున్న ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఇటీవల చెన్నైలో ఈ సినిమా ఆడియో ఈవెంట్‌లో ఎంతో అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివరాజ్ కుమార్, తన అభిమాన నటుడి గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఒకసారి కమల్ సర్ మా ఇంటికి వచ్చారు. నాన్నగారితో మాట్లాడుతుంటే నేను పక్కన నిలబడి ఆయన్నే చూస్తూ ఉన్నాను. అప్పుడు ఆయన నన్ను చూసి షేక్‌హ్యాండ్ ఇచ్చారు. ఆ తర్వాత నేను ఆయన్ని కౌగిలించుకోవచ్చా అని అడిగాను, ఆయన నవ్వుతూ సరే అన్నారు. ఆ తర్వాత నేను మూడు రోజుల వరకు స్నానం చేయలేదు. ఆయన వాసన నాపై అలాగే ఉండాలని. ఆయనంటే నాకు అంత అభిమానం. అలాగే నేను క్యాన్సర్‌తో పోరాడుతున్న సమయంలో కమల్ హాసన్ నుంచి వచ్చిన ఫోన్ కాల్ ఎప్పటికి మర్చిపోలేను. నాకు నా తండ్రి డాక్టర్ రాజ్‌కుమార్‌తో మాట్లాడినట్లు- అనిపించింది' అని శివరాజ్ కుమార్ వెల్లడించారు.

# మిరాయ్ టీజర్ అదుర్స్





హనుమాన్' లాంటి భారీ హిట్ అందుకున్నా తేజ సజ్జ మళ్ళీ అదే తరహాలో 'మిరాయ్' వంటి భారీ పాన్ వరల్డ్ చిత్రంతో వస్తున్నాడు. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్న ఈ షూటింగ్‌కి, కొంచెం ఎక్కువ సమయం తీసుకుంటున్నప్పటికీ ఆ మధ్య వచ్చిన గ్లింప్స్ అందరికీ షాకిచ్చింది. ఒక్కో పోస్టర్ మాత్రం మూవీ అంచనాలు బాగా పెంచేసింది. ఇక ఈ రోజె అవై-టె-డ్ టీ-జర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మరో ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉంది. ఇండియన్ సినిమా దగ్గర ఎన్నో భారీ సినిమాలు వస్తున్నాయి కానీ కంటెంట్ ఉంటే దానికి తగ్గట్టుగా కావాల్సిన ప్రామిసింగ్ విజువల్స్ కూడా చాలా మెయిన్. ఇక 'మిరాయ్' దానికి అతీతంగా ఉందని చెప్పడంలో సందేహం లేదు. స్టన్నింగ్ విజువల్ ఎఫెక్ట్స్‌తో ఒక హాలీవుడ్ సినిమా చూస్తున్న ఫీల్ వచ్చింది. ముఖ్యంగా మంచు మనోజ్.. అదరకొట్టాడు. సాహస సన్నివేశాల్లో తేజ ఎక్కడా కూడా అసలు కాంప్రమైజ్ అయినట్టే కనిపించడం లేదు. అలాగే ఇండియన్ సినిమాకు ఒక సరికొత్త అవుట్ ఆఫ్ ది బాక్స్ సినిమాగా ఇవ్వబోతున్నట్లు- తెలుస్తుంది. ఇక లాస్ట్ షాట్‌లో రాముని రాకపై చూపించిన విజువల్ వర్ణనాతీతం.. మొత్తానికి 'మిరాయ్' తెలుగు ఇండస్ట్రీని మరో మెట్టు- ఎక్కించేలా కనిపిస్తుంది.

# హరిహర వీరమల్లులో అదిపోతున్న సాంగ్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, దర్శకులు క్రిష్ జాగర్లమూడి అలాగే జ్యోతి కృష్ణలు తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ ఎప్పుడో రావాల్సింది.. కానీ ఎన్నో ఇబ్బందులు ఎదురుకొని ఫైనల్‌గా ఈ జూన్ 12న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కాబోతుంది. ఇక విడుదల సమయం దగ్గర పడుతుండడంతో, ఒక్కో అప్‌డేట్ వదులుతున్నారు మూవీ మేకర్స్. కాగా ఇప్పటికే మూడు పాటలు రిలీజ్ కాగా, తాజాగా సినిమా నుంచి నాలుగో సాంగ్ కూడా విడుదలైంది. ఇక ఈ సాంగ్ లో నిధి లుక్ అదిరిపోయింది. లిరిక్స్ బ్యాగ్రౌండ్ స్మూత్‌గా కిక్కిచ్చేలా ఉందని చెప్పాలి. కీరవాణి మంచి ట్యూన్‌ని అందించగా శ్రీహర్ష ఈమని ఇచ్చిన సాహిత్యం కూడా బాగుంది. ఇక ఈ సాంగ్ లో లిప్సిక భాష్యం గొంతు, బాగా ప్లస్ అయ్యిందని చెప్పాలి. అలాగే సాంగ్ లో విజువల్స్ కూడా ఒకింత ఆశ్చర్యకరంగా ఉన్నాయి. సాంగ్ మూడ్ కి తగ్గట్టుగా సెట్ చేసిన సెట్టింగ్స్ విశేషంగా ఆకట్టు-కుంటు-న్నాయి. ఇక నిధి అగర్వాల్ అయితే మెయిన్ ఎసెట్ అని చెప్పవచ్చు. తన గ్లామర్ ఇంకా తన డాన్స్ మూమెంట్స్ సాంగ్ లో చాలా బాగున్నాయి. మొత్తానికి నాలుగో పాట కూడా అదిరిపోయింది.



# బాబోయ్ స్విమ్మింగ్ పూల్‌లో అనసూయ రచ్చ.. భర్తతో క్యూట్ రొమాన్స్

అందాల ముద్దుగుమ్మ అనసూయ నిత్యం వార్తలలో నిలుస్తుంటుంది. ఈ అమ్మడు ఏం చేసిన అది వార్తనే. ఈ మధ్య అనసూయ కొత్తింటి గృహప్రవేశం చేసింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన విలాసవంతమైన ఇంటిలో అడుగుపెట్టింది. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ తర్వాత వెంటనే కుమారుడి ఉపనయనం వేడుక కూడా జరిపింది. అందుకు సంబంధించిన ఫొటోలని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఈ వేడుకలు పూర్తైన వెంటనే ఫ్యామిలీతో కలిసి శ్రీలంకలో వాలింది. సమ్మర్ వెకేషన్‌లో భాగంగా శ్రీలంకకి వెళ్లిన అనసూయ..అక్కడ తమ ఎంజాయ్‌మెంట్‌కి సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా ద్వారా షేర్ చేస్తుంది.